# ఇద్దరు యువకులు ఆత్మహత్య.





**అరకులోయ పెన్ పవర్ 11:**ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండల కేంద్రంలో గురువారం ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారని అరకులోయ సర్కిలే ఇన్స్పెక్టర్ హిమగిరి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొండవీధిలో నివాసముంటున్న రాజస్థాన్ స్వీట్ దుకాణంలో గత కొద్ది నెలలుగా పని చేస్తున్న విజయనగరం జిల్లా పెద్దగుడి పాలెం గ్రామానికి చెందిన పల్లి దేముడు, తండ్రి సత్యం (34) ఆత్మహత్య చేసుకుని మృతి చెందారని తెలిపారు. అలాగే మరొక వ్యక్తి అరకులోయ మండలం పద్మాపురం గ్రామపంచాయతీ నివాసి ధూళి రమణ. తండ్రి కృష్ణ (30) పురుగులు మందు తాగి అరకులోయ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని పోలీసు వర్గాలు తెలిపారు. రెండు మృతదేహాలను పోలీసులు కేసు నమోదు చేసి మృతికి గల కారణాలపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ గోపాలరావు తెలిపారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అరకులోయ ఏరియా ఆసుపత్రిలో తరలించామని పోలీసు వర్గాలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆపకుంటే

### ప్రతిఘటన తప్పదు సి.పి.ఎం

-4లో

# వాట్సాప్ లో వేధిస్తున్న ముద్దాయిని

**చాకచక్యంగా పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు**

**టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని**

**విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి**

క్రైమ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 11 : బాధితురాలు యొక్క పర్సనల్ ఫొటోస్ ని వాట్సాప్ లో ఫార్వర్డ్ చేసి బాధితురాలని వేధిస్తున్న ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్న విశాఖపట్నం సిటీ పోలీస్

విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్,. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ పోలీసు, విశాఖపట్నం సిటి వారు, ఒక తెలియ ని వాట్సాప్ ఎకౌంటు క్రియేట్ చేసి ఒక వివాహిత యొక్క పర్సనల్ ఫొటోస్ ని వాళ్ళ ఫ్యామిలీ మెంబర్స్ కి పంపించి వేధిస్తున్న ముద్దాయి రాళ్లబండి రాజేష్ సన్నాఫ్ సింహాద్రి, వయస్సు 22 సం, ను కేసు దర్యాప్తు లో బాగంగా రిమాం డ్ కి పంపించిన సైబర్ క్రైమ్ పోలీసులు. కేసు వివరాలోకి వెళితే నగరానికి చెందిన ఒక మహి ళకు ఒక గుర్తు తెలియని ఇంస్టాగ్రామ్ అకౌంట్ నుంచి రిక్వెస్ట్ వచ్చింది ఆమె ఆ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేసిన తర్వాత అవతల నుంచి కవించే మాట లతో మెసేజ్లతో మంచిగా పరిచయం చేసుకొని తర్వాత ఫోన్ నెంబర్ అడిగి తెసుకొని తర్వాత ఫోన్లో కూడా మాట్లాడి మంచి మాటలతో తనతో డ్రస్ రిమూవ్ చేసి వీడియో కాల్ మాట్లాడమని చెప్పి స్క్రీన్ షాట్ తీసుకొని. తర్వాత డబ్బులు కోసం ఆ యొక్క ఫొటోస్ ని ఫ్యామిలీ మెంబర్స్ అందరికీ పంపిస్తానని బెదిరిస్తూ తను డబ్బులు ఇవ్వపోయేసరికి వాళ్ళ యొక్క ఫ్యామిలీ మెం బర్స్ కి ఒక ఫేక్ వాట్సప్ అకౌంట్ నుంచి ఆ ఫోటోలు ఒక అసబ్యాకరం మెసేజ్ తో అందరకి పంపడం జరిగింది. దానికి బాధితురాలు భయ నకి గురై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్, సాంకేతిక సహాయం తో సదరు కేసులో దర్యాప్తు లో బాగంగా విజయానగరం కి చెందిన రాళ్ల బండి రాజేష్ సన్నాఫ్ సింహాద్రి, వయస్సు 22 సం, ను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగినది.

ప్రజలకు విజ్ఞప్తి

ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే మన ఫొటోస్ అని ప్రైవేటు లో పెట్టుకోవాలి అని మరియు అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసువారు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617917 కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.



# విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు

## టీ.సీ.ఎస్ క్యాంపస్ తెచ్చిన లోకేష్ కు గంటా అభినందనలు



**భీమిలి, పెన్ పవర్ అక్టోబర్ 11 :** అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నానికి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్న ఐటీ మంత్రి నారా లోకేష్ కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. శు క్రవారం తాడేపల్లిలో లోకేష్ ను కలిసిన గంటా భీమిలి అభివృద్ధి గురించి చర్చించారు. టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 10 వేల ఉద్యోగాలు రావడానికి లోకేష్ చూపించిన చొరవను ఇక్కడి ప్రజలు ఎప్పటికీ గుర్తుంచు కుంటారని గంటా పేర్కొన్నారు. ఐటీతో పాటు టూరిజం, ఫార్మా, విద్యా రంగాల అభివృద్ధికి ఉద్దేశించిన ప్రతిపాదనల గురించి ప్రస్తావిం చారు. సువిశాలమైన బీచ్ రోడ్ ను వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మంది స్థానికు లకు ఉపాధి కలుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశాఖ గ్రోత్ ఇంజన్ లా ఉపకరి స్తుందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేష నల్ ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే నాటికి ఎలివే టెడ్ కారిడార్లు, ఫ్లై ఓవర్లు వంటి సమాంతర మౌలిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు అధిగమిం చేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని లోకేష్ దృష్టికి గంటా తీసుకువెళ్లారు. మెట్రో ఏర్పాటుతో విశాఖ పరిసరాలు శరవే గంగా అభివృద్ధి చెందడానికి అవకాశముం టుందని, సాధ్యమైనంత త్వరగా ఆ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడాలని కోరారు. ఆర్థిక రాజధాని విశాఖ ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తరచూ వస్తుంటానని, మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూస్తానని లోకేష్ తెలిపారు. విశాఖను దేశంలోకి టాప్ 5 నగరాల్లో ఒకటిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. వచ్చే నెల నుంచి ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని, ఎలాంటి కొరత లేకుండా చూస్తామ ని గంటాకు లోకేష్ హామీ ఇచ్చారు.

# టీటీడీ ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన, ప్రత్యేక కార్యక్రమాలు



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 11:**మండలంలో దేవి శరన్నవరాత్రి మహూత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం కొయ్యూరు కొండపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయం, సింగవరం గ్రామంలో గల దుర్గమ్మ ఆలయం వద్ద ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. 9వ రోజు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కొయ్యూరు కనకదుర్గ ఆలయంలో లక్ష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్, కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడి బోయిన చక్కరావు ( చిన్న ) టీటీడీ ధర్మ ప్రచారకర్త పద్మరాజు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వరహగిరి కృష్ణశర్మ లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

సింగవరం ఆలయంలో అర్చకులు శ్రీరామచంద్రమూర్తి శర్మ, సత్యానంద శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. దుర్గమ్మ ఆలయ ధర్మకర్త జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, భవాని భక్తులు చిరంజీవి నాగేశ్వరరావు చిన్న, సర్పంచ్ బాలరాజు తదితరులు చేతుల మీదుగా భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. కొయ్యూరు దుర్గమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. .

# జర్నలిస్టులు హక్కులు సాధన కోసం చలో ఢిల్లీ..అమరావతి

- పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవడమే లక్ష్యం
- 16 న రాష్ట్ర సమాచార శాఖ మంత్రితో ప్రత్యేక భేటీ.





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 11.** :జాతీయస్థాయిలో త్వరలో ఢిల్లీలో జరగనున్న జర్నలిస్ట్ ల ప్రత్యేక సమావేశానికి నగరానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు నగర అధ్యక్షులు పి నారాయణ్ లు తెలిపారు. శుక్రవారం ఇక్కడ అక్కయ్యపాలెం వద్ద ఒక ప్రైవేటు హోటల్లో శుక్రవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసి యేషన్ కార్యవర్గాలు ప్రత్యేకంగా సమావేశం అయ్యాయి..ఈ సందర్భంగా నవంబర్ లో ఢిల్లీ వేదిక గా ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్( డి జే యూ )ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల్లో జర్నలి స్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వాటి పరిష్కారాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేకంగా ఆ సమావేశం లో చర్చించడం జరుగుతుందన్నారు. డి జే యు అధ్యక్షులు ఎస్. కె.పాండే అధ్యక్షతన జరిగే ఈ సమావేశం లో పలు రాష్ట్రాల జర్నలిస్ట్ ల సంఘాల ప్రతినిధిలు పాల్గొంటారన్నారు.అలాగే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ ల సమస్యలపై ఈ నెల 16న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో విజయ వాడ లో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు వీరు చెప్పారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ రాష్ట్ర కార్య వర్గం, జిల్లాల సంఘాల ప్రతినిధులు సమావేశం లో పాల్గొని మంత్రి దృష్టికి పెండింగ్ సమస్యలను తీసుకువెళ్తా మన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, అక్రిడేషన్లు సరళీకరణ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు, ప్రమాద బీమా పాలసీ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అన్ని కమిటీ ల్లో జర్నలిస్ట్ సంఘాలు కు ప్రాతినిధ్యము వంటి పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతా మన్నారు. దసరా పర్వదినం సందర్భంగా కార్యవర్గాల సభ్యులు కు గంట్ల శ్రీను బాబు, నారాయణ చేతులు మీదుగా మిఠాయిలు పంపిణీ చేసారు.

ఈ సమావేశంలో ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కె. శ్రీనివాస్ రావు, కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గుణాలు అంతం చేసేదే విజయ దశమి

**-బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 11 :**

ప్రజాపితా బ్రహ్మకు మారి ఈశ్వరీయ విశ్వవి ద్యాలయం విశాఖపట్నం సేవా కేంద్రాల ఆధ్వ ర్యంలో డాబా గార్డెన్స్ లోని వి.జి.ఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మహానవమి సందర్భంగా దసరా పండుగ సంబరాలు ఉత్సవం నిర్వహిం చారు. మీడియా సోదరీ సోదరులందరికీ వ విజయదశమి పండుగ యొక్క ఆధ్యాత్మిక రహస్యం సమాజ పరివర్తన కోసం విశేష కార్యక్రమాలను నిర్వహిస్తూ సందేశం ఇచ్చారు.

వి జే ఎఫ్ మాజీ అధ్యక్షుడు గంట్ల శ్రీనిబాబు మాట్లాడుతూ, బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆధ్వ ర్యంలో జర్నలిస్టుల సమక్షంలో పండగల వేడుకలు నిర్వహించి, విశిష్ఠత వివరిస్తారు అని గుర్తు చేశారు. విజయాలకు మారు పేరు విజయ దశమి అన్నారు. అజ్ఞాత వాసంలో వున్న పాండవులు జమ్మి చెట్టు మీద ఉంచిన ఆయు ధాలకు పూజ చేసారు అన్నారు. బ్రహ్మ కుమా రీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి మాట్లా డుతూ, జర్నలిస్టులు, వారి కుటుంబా లకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశంలో పండగలు ఆధ్యాత్మిక చిహ్నాలు అని అభివర్ణిం చారు. పండగల్లో భిన్నత్వం వుంటుంది. శారీ రక, మానసిక ఆరోగ్యం కోసం పండగలు దోహదం చేస్తాయి అన్నారు. పాండవులకు సద్గుణాలు వల్లనే విజయం దక్కింది. దుర్గుణా లు వల్లనే కౌరవులు ఓడి పోయారు అని గుర్తు చేశారు. మానవుడు ద్యానం, యోగ సాధన చేసుకోవాలి అన్నారు. ప్రపంచంలో మంచి కన్నా చెడే ఎక్కువగా వైరల్ అవుతుంది అన్నా రు. మానవులు చెడు వైపే ఆకర్షితులవుతున్నా రు అని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల విశాఖ పాత్రికేయుల బృందం మౌంట్ అబూ యాత్రలో పాల్గొని, ఎన్నో విషయాలు నేర్చుకున్నారు అన్నారు. ధ్వని ద్వారా ఆత్మ జాగృతి అవు తుంది అన్నారు. దేశంలో పండగలు వల్లనే సనాతన ధర్మం కొనసాగుతుంది అన్నారు. మానవుల్లో పశు ప్రాయం అంతం చేయడానికే దుర్గాదేవి మహిషాసుర మర్ధిని అవతారం ఎత్తారు అన్నారు. పండగలు పేరిట జంతు హింస చేయడం హేయం అన్నారు. భక్తులు సత్సంప్రదాయలు కొనసాగించుకోవాలీ అన్నారు. దసరా నాడు శమీ వృక్ష పూజ ఎంతో విశిష్ఠత కలిగి ఉంటుంది అన్నారు. ఆయుధ పూజ ఆనవాయితీగా వస్తుంది అన్నారు. జీ వీ ఎం సి గాంధీ పార్కులో శనివారం సాయంత్రం 4 గంటలకు అష్ట శక్తులు గల దుర్గాదేవి చిత్ర పటం ఏర్పాటు చేసి, రావణ దహనం వేడుకలు జరుగుతాయి అన్నారు. దుర్గుణాలు పోవడానికి ఆత్మ శక్తి మేలు కోలపాలి అన్నారు. దుర్వ్యాస నాలు, దుర్గుణాలు అంతం చేసుకోవాలి అని కోరారు. వి జే ఎఫ్ మాజీ ఉపాధ్యక్షుడు నాగ రాజు పట్నాయక్ మాట్లాడుతూ, దుష్ట శక్తులు మీద మంచి సాధించిన విజయం చిహ్నాం దసరా అన్నారు. రాజస్థాన్ మౌంట్ అబూ యాత్ర విశేషాలు ప్రపంచానికి యు ట్యూబ్ చానెల్ల ద్వారానే విస్తృత ప్రచారం జరిగింది అని కొనియాడారు. మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతిని ధులు సునీత, నారాయణ మూర్తి, కొండమ్మ, ఎం. పాపయమ్మ పాల్గొన్నారు.

# పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆపకుంటే

- ప్రతిఘటన తప్పదు సి.పి.ఎం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 11 :** విశాఖ పోర్టు గోల్డెన్‌జూబ్లీ ఆసుపత్రి ప్రైవేటీకర ణను మోడీ ప్రభుత్వం ఆపకుంటే ప్రజా ప్రతిఘ టన తప్పదని సి.పి.ఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు హెచ్చరించారు.పోర్టు ఆసుపత్రిని పోర్టునిధులతోనే 300 పడకల మల్టీసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి. పిపిపి పేరుతో ప్రైవేటీకరణ వద్దు. ప్రైవేటీకరణ టెండర్లు రద్దు చేయాలని డిమాం డ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సాలిగ్రాం పురంలోని పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి ముం దు నేడు ఉదయం 8గం?ల నుండి ధర్నా , ప్రద ర్శన నిర్వహించింది. ఈ సంద ర్భంగా జరిగిన సభనుద్దేశించి ఎం.జగ్గునాయుడు మాట్లాడు తూ విశాఖ పోర్టు సాలీనా సుమారు రూ?300కోట్లు లాభాలు ఆర్జిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో సుమారు రూ?170 కోట్లు ఆదాయం సమకూ రుస్తోంది. వేలాది ఎకరాల భూములు కలిగివుం ది. కార్గో హేండ్లింగ్ ,ఇతర విభాగాల్లో దేశంలో పలు రికార్డులు సాధించింది. పోర్టు ఈ ఘనత సాధనలో సంస్థ ఉద్యోగులు, కార్మికుల పాత్ర విశిష్టమైనది. వీరి ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, యాజమాన్యాది. దశాబ్దాలుగా పోర్టు ఆసుపత్రి ఈ పాత్ర పోషిస్తోంది.ప్రభుత్వరంగ సంస్థలను, ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం పోర్టు ఆసుపత్రిని సైతం ప్రైవేటుకు కట్టబెట్టేం దుకు పూనుకుంది. ఇందుకు టెండర్లు ఆహ్వా నించింది. ఈ ఆసుపత్రిపై ఆధారపడిన 40వేల మంది లబ్దిదారుల ఆరోగ్యాలను కార్పొరేట్ల చేతుల్లో పెట్టేందుకు పూనుకుంది. ఇది కార్మిక కుటుంబాల వైద్య హక్కును హరించడమే అవుతుంది.కోవిడ్ సమయంలో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజలను పీల్చి పిప్పి చేసాయి. ఆర్థికంగా దోపిడీ చేసాయి. ధనం వున్న వారికే వైద్యం అందించాయి. దీనికి భిన్నంగా ప్రభుత్వ ఆసుపత్రులు అశేష త్యాగాలతో సేవలు అందించాయి. వేలాది మంది కోవిడ్ రోగులను కాపాడాయి. దీనిలో విశాఖ పోర్టు ఆసుపత్రి విశిష్ట కృషి చేసింది. విశాఖ పోర్టు స్టేడియంలో వందలాది బెడ్స్ వేసి ప్రజల ప్రాణాలను కాపాడింది.కోవిడ్ మహమ్మా రి విపత్తును గుణపాఠంగా తీసుకొని అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రైవేటు వైద్యం బదులు ప్రభుత్వ వైద్యానికి ప్రాధాన్యత నిస్తున్నాయి. కోవిడ్ సమయంలో తీవ్రంగా నష్టపోయిన దేశాల్లో భారతదేశం ఒకటి. కానీ మోడీ ప్రభుత్వం ఈ గుణపాఠాలు తీసుకోవడం లేదు ఉన్న ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తోంది.

పోర్టు అభివృద్ధి కోసం కృషి చేసిన, చేస్తున్న కార్మికుల, వీరి కుటుంబాల ఆరోగ్యాల కన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యత నిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రైవేటీకరణ చర్యలను నిలవరించాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలి. స్థానిక ఎం.పి., ఎం.ఎల్.ఎలు పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణ ఆపించాలి. పోర్టు నిధులతోనే దీనిని మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి గా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. లేని పక్షంలో ప్రజా ప్రతిఘటన తప్పదని ఎం.జగ్గునాయుడు హెచ్చరించారు.సభకు సి.పి.ఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు బి.జగన్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.ఈశ్వరమ్మ, బి.పద్మ, యు.ఎస్.ఎన్.రాజు లు ప్రసంగిస్తూ పోర్టు ఆసుపత్రి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళన విజయం సాధించేవ రకు ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఆసుపత్రి రక్షణకై పోరాడుతున్న పోర్టు సిఐటియు,ఇతర కార్మిక సంఘాలను అభినం దించారు.పోర్టు ఆసుపత్రి వైద్యాన్ని పొందుతు న్న ప్రతి ఒక్కరూ ఈ ఆందోళనలో భాగస్వాము లు కావాలని విజ్ఞప్తి చేశారు.

పార్టీ జిల్లా నాయకులు పి.పైడిరాజు, అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, ఎం.రాంబాబు, బి.రమణి, ఎం.సుబ్బారావు, వెంకటరావు, సత్యనారాయణ,కె.ఎం.కుమారమంగళం,కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 74వ వార్డులో శ్రీ దుర్గా దేవి శరన్న వరాత్రులు సందర్భంగా అమ్మవారి సరీ ఊరేగింపు శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో





**గాజువాక పెన్ పవర్ ,అక్టోబర్ 11 :**74 వ వార్డు దయాల్ నగర్ బజాజ్ షోరూం పక్కవెనక వీధి లో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవారి సరీ ఊరేగింపు జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని సరీ ముందుగా ఎత్తుకొని ఊరేగింపు గడు రమ్యంగా జరిగినది దుర్గాదేవి వేషాలతో. కోలాటం. డబ్బులు. డీజే లు. కోబ్రా డాన్సులతో అది భారీగా ఊరేగింపు జరిగినది వంశీ రెడ్డి మాట్లాడుతూ సారి ఊరేగింపు అంతే ఆస మస్య కాదు చాలా డబ్బుతో కూడుకున్న పని గ్రామస్తులందరూ ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు మాపై ఉండబట్టి ఇంత భారీగా ఊరేగింపు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది నేను గాజువాక నియోజకవర్గం లోని ఇంత భారీ ఊరేగింపు ఎన్నడూ చూడ లేదు ఈరోజు ఈ తల్లి ఊరేగింపు ఇ%శీ%త భారీగా జరగడం నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో గిన్ని అప్పల రెడ్డి. బి. శివారెడ్డిఆటోమేకానిక్. బోయి వెంకటరమణారెడ్డి. కీర్తన రెడ్డి కోచింగ్ సెంటర్. మద్ది పైడిరాజు. రమణారెడ్డి. మరియు లక్ష్మీ గణపతి యూత్. గ్రామ పెద్దలు. యువకులు. మహిళలు పాల్గొన్నారు

# పీ వి టీ జీ లకు పీఎం జన్మన్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చెయ్యాలి

**సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి:- పాంగి ధనుంజయ్**



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 11:-** పి వి టి జీ లకు పిఎం జన్మన్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ శాఖా కార్యదర్శులు మర్రి నాగేంద్ర కుమార్,పాంగి కామేశ్వరరావు ఆధ్వర్యంలో చెరువుల వనం గ్రామంలో శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు సాగిన చిరంజీవి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ధనుంజయ్ మాట్లాడుతూ పివి టీజీలకు ప్రధానమంత్రి జన్మన్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలోని 27 రాష్ట్రాలలో పివిటిజలకు సంబంధించి 24 వేల కోట్లు విడుదల చేసి అభివృద్ధి చేయాలని ఆ పథకం ప్రవేశపెట్టినప్పటికీ నేటికీ పివిటిజి గ్రామాల్లో పథకం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా పివిటిజి లకు గృహాల మంజూరు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రం స్కూల్ బిల్డింగులు మంచినీరు రోడ్లు తదితర మౌలిక సౌకర్యాల కొరకు ఈ పథకం నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికీ వాస్తవంగా చూస్తే పివిటిజి గ్రామంలో గృహకల్పన నోచుకోలేదని అంతేకాకుండా రోడ్లు లేక అనారోగ్య పరిస్థితులు ఏర్పడినప్పుడు ధోలీమోహతలతో మార్గమధ్యంలో మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా త్రాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతూ రోగాల బారిన పడుతున్నారని గ్రామాల్లో పారిశు ద్ధ్యం లోపించి ఇబ్బందులు పడుతున్నారని స్కూల్ బిల్డింగులు అంగన్వాడి బిల్డింగులు లేక నానా అవస్థలు పడుతున్నారని ఈ పథకం ప్రకటన వరకే తప్ప అమలు చేయడానికి తక్షణ చర్యలు లేవని మండిపడ్డారు. అందుకోసం తక్షణమే పథకం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని గ్రామాల్లో అభివృద్ధికి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భవిష్యత్తులో దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపడతామని అన్నారు. ఇదిలా ఉంటే టూరిజం పేరుతో చెరువులో వేనం గ్రామంలో వ్యూ పాయింట్ గా గుర్తించి స్థానిక నిరుద్యోగ యువత సొసైటీగా ఏర్పాటు చేసుకొని వారి ఆధ్వర్యంలో ప్రకృతి ,పర్యావరణానికి నష్టం కలగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ సుందరంగా ఉంచడంతో మైదాన ప్రాంతం నుంచి వచ్చే టూరిస్టులు వేలాదిమంది వ్యూ పాయింట్ సందర్శించి ఆస్వాదిస్తున్నారని అయితే టూరిస్టులకు మహిళలకు రెస్టు రూములు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా ఇంకా ఆకర్షించడానికి సుందరంగా డెవలప్ చేయాలన్నా నిధులు లేక సొసైటీ సభ్యులు సతమవుతమవుతున్నారని అన్నారు. అందుకోసం ఐటీడీఏ వ్యూ పాయింట్ నడుపుతున్న సొసైటీ సభ్యులైన నిరుద్యోగ యువతకు డెవలప్మెంట్ కోసం ఆర్థిక ప్రోత్సహకాలను అందించి ఉపాధిఅవకాశాలను మెరుగుపరుచుకునేలా ఐ టి డి ఏ ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పాంగిసత్తిబాబు,చంటిబాబు,సుందరావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# బీచ్ లో మృతదేహాన్ని

- పోలీసులకు అప్పచెప్పిన జీ.వీ.ఎం.సీ లైఫ్ గార్డ్స్.





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 11 :**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ని అప్పు ఘర్ బీచ్ లో గుర్తుతెలియని మృతదే హాన్ని జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ వెలికి తీసి పోలీసు లకు అప్పచెప్పారని జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి తెలిపారు.

శుక్రవారం విశాఖ అప్పు ఘర్ బీచ్ లో గుర్తు తెలియని మృతుదేహం నీటిలో తేలియాడు తుండగా తెల్లవారుజామున 6 గంటలకు పవన్ కుమార్ , బుజ్జి , నవీన్ అనే జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ గుర్తించి వెలికి తీసి పోలీసులకు అప్పచెప్పారని అదనపు కమిషనర్ తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడు తూ విశాఖ సుందర నగరంలో సముద్ర తీర అందాలను తిలకించేందుకు జీ.వీ.ఎం.సీ ఆహ్లాద కరమైన వాతావరణాన్ని ప్రజల సందర్శనార్థమై కలిపిస్తోందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో జీవీఎంసీ లైఫ్ గార్డులను ఏర్పాటు చేసి నిత్యం నిఘా ఉంచినప్పటికీ కూడా ప్రజలు, విహార, తీర్థయాత్రికులు ఆట విడుపుగా స్నానాలకు సముద్రంలోకి వెళ్లి తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారన్నారు .

# ఎమ్మిగనూరు లో ఇరవై ఐదు లక్షల రూపాయలతో ధనలక్ష్మీ అలంకారంలో అమ్మవారు



**పెన్ పవర్,, అక్టోబర్ 11,**ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక తేరుబజార్ నందు గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం లో దేవీ శరన్నవరాత్రుల లో భాగంగా అశ్వయుజ శుద్ధ నవమి ని పురష్కరించుకొని శుక్రవారం ఇరవై ఐదు లక్షల రూపాయలను అలంకరించిన ధనలక్ష్మీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జంతువుల వేట కై పంటపొలాలకు కరెంట్ వైర్లు అమర్చితే చర్యలు.

**సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ.**



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 11:** అటవీ జంతువుల వేట కోసమై పంట పొలాల్లో కరెంట్ వైర్లు అమర్చితే చట్ట పరమైన చర్యలు తీసుకోవటం తప్పదని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటరమణ అన్నారు. కొయ్యూరు మండలం చీడిపాలెం లో స్థానికులతో సి ఐ శుక్రవారం సమావేశమై విద్యుత్ వైర్ల అమరిక, గంజాయి అక్రమ రవాణా, సారా తయారీ పై ప్రజలకు అవగాహన పర్చారు. కొన్నాళ్ళు గా ఏజెన్సీ లో చట్ట వ్యతిరేకంమైన గంజాయి పంట వేసినా, గంజాయి అక్రమ రవాణా కు పాల్పడినా చర్యలు తీసుకోవటం తప్పదని హెచ్చరిక చేస్తున్న నేటికీ మారుమూల గ్రామాలలో గంజాయి రవాణా కు సహకరించటం మనలేదని అన్నారు. కేవలం వెయ్యి రూపాయలకు ఆశా పడి పదేళ్లు పాటు జైలు పాలవటం తో, ఆతని పై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులు పరిస్థితి ఏంటానేది అర్థం చేసుకోపోవటం పట్ల సి ఐ వారందరికీ కొందరు వ్యక్తులు అన్యాయం గా ఇరుకుని శిక్ష అనుభవిస్తున్న వారిని గుర్తు చేశారు. ఇప్పటికైన గంజాయి పంట వేయటం, అక్రమంగా రవాణా చేసేందుకు మానుకోవాలని సూచనలు చేశారు. అలాగే ప్రస్తుతం వ్యవసాయం సీజన్ కావటం తో అటవీ జంతువుల వేట కోసమే ఏజెన్సీ లో విరివిగా విద్యుత్ వైర్లు అమర్చి వేటడం చేస్తున్నారని దీని వల్ల జంతువుల బలి కావటం కన్నా ముందు మనుషులు ప్రాణాలు పోతున్నాయని అలాంటి అక్రమ విద్యుత్ వాడకం ఎవరైనా చేస్తే కేసులు పెట్టి శిక్షించటం తప్పదని సి ఐ హెచ్చరిక చేశారు. ఈ అవగాహనా కార్యక్రమం లో ఎస్ ఐ నాగార్జున్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# కొయ్యూరు కనక దుర్గ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ.



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 11:** కొయ్యూరు శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రుల సందర్భంగా భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. తొమ్మిదవ రోజు మహిశాస్త్రి మదిని తల్లి రూపంలో భక్తులు వస్త్రా ధారణ జరిపి అమ్మవారిని వందలాదిగా తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయం వద్ద మహిళాలు కుంకుమ పూజలు జరిపారు. నవరాత్రులు పురస్కరించుకొని ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఆలయ కమిటీ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, నవరాత్రుల నిర్వాహకులు అనిశెట్టి చిరంజీవి, మేడబోయిన చిన్న, సర్పంచ్ బాలరాజు, ఏ. నాగేశ్వరావు, రాజేష్, వీరయ్య, దేముడు, కిరణ్, రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ ఉన్న ప్రయోజనం సున్నా - సర్పంచ్ కేలేబు కుమారి







**గూడెం కొత్త వీధి పెన్ పవర్ అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పుల వాడ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి హాయంలో డ్రైనేజీ నిర్మించాలని, అయితే డ్రైనేజీ నిర్మాణంలో మురుగునీరు పారటానికి అనువుగా లేకపోవడంతో వర్షం పడినప్పుడల్లా డ్రైనేజీ అంతా మట్టితో కూరుకు పోతుందని స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి తెలిపారు. దీనివల్ల గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పనుల పైన అధికారులు స్పందించి మురుగునీరు పారే విధంగా మురుగు కాలువ స్లోప్ ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని లేకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. అలాగే గవదగూడా గ్రామంలో జిపిఎస్ రోడ్డు కొరకు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి 400 మీటర్లు మంజూరు అయ్యిందని సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు వేయటం మర్చిపోయారని,ఎం బుక్ కూడా రికార్డు చేయడం జరిగిందని అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు వేయటానికి సహకరించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

# డిగ్రీ విద్యార్థులు పరుగుపందెంలో మొదటి స్థానం.




**అరకులోయ పెన్ పవర్ 11** :రాజమహేంద్రవరంలో అక్టోబర్ 4,5,6, తేదీల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిస్ట్రిక్ట్ జూనియర్ అత్తల్టిక్స్ ఛాంపియన్షిప్ విభాగంలో అరకులోయ డిగ్రీ విద్యార్థులకు పరుగుపందెంలో మొదటి స్థానం లభించింది. వీరిలో శెట్టి.లోహిత్ 200 మీటర్స్ పరుగు పందెంలో కేవలం (22.47 సెకండ్స్ ) లలో పూర్తి చేసి మొదటి స్థానంలో గెలిచారు, అలాగే 400 మీటర్ల పరుగు పందెంలో (50 సెకండ్ల )లో పూర్తి చేసి మొదటి స్థానం లో గెలిచారు. టీ. గోపాల కృష్ణ లాంగ్ జంప్ లో (6.81) మీటర్లు మొదటి స్థానంలో నిలిచారు. అక్టోబర్ 17,18,19 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ నేషనల్ జూనియర్ అతేల్టిక్స్ ఛాంపియన్షిప్ పోటిల్లో పాల్గొంటారని కళాశాల యాజమాన్యం తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్, స్పోర్ట్స్ ఇంచార్జి పీ.నాగబాబు,కళాశాల ఫిసికల్ డైరెక్టర్ అప్పారావు, అభినందనలు తెలిపారు.

# విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు

- గంజాయి సాగు, రవాణా, విక్రయాలు చెస్తే చర్యలు తీసుకుంటాం
- ముంచంగిపుట్టు ఎస్ఐ కే రవీంద్ర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 11.** విద్యుత్ తీగలు అమర్చి జంతువులకు, మానవాళికి హాని కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ముంచంగిపుట్టు మండల ఎస్సై కే రవీంద్ర అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల మారుమూల బాబుసాల పంచాయితీ, గాజులబంధ,మొండిగుమ్మ, కాంద్రంగివలస గ్రామాలలోపర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. జనసంచారం లేని ప్రదేశాలలో వ్యవసాయ భూముల్లో, అటవీ భూములలో అక్రమంగా అనధికారంగా విద్యుత్ తీగలు అమర్చి జంతువులకు, మానవాళికి హాని కలిగించి మరణానికి దారి తీస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రజలు గంజాయి సాగు చేసిన, విక్రయించిన, రవాణా చేసిన చట్టరీత్య నేరమని, ఎవరైనా ఈ నేరానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలు గంజాయి సాగు కాకుండా జీవనోపాధికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. గంజాయి సాగు, విక్రయాలు, రవాణా వినియోగం వల్ల విధించే శిక్షలు, ఎదుర్కొనే న్యాయపరమైన చిక్కులను ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు.

# బదిలీపై వెళ్తున్న సెక్రటరీ,గ్రేడ్ 5 సెక్రటరీ కి సన్మానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీలో డి డి ఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అరుణ్ కుమార్, గ్రేడ్ 5 సెక్రటరీగా విధులు నిర్వహించిన సూర్య ప్రకాష్ పడాల్ లను స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ , వైస్ ఎంపీపి లోత దేవుడు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. వారు పంచాయితీలు చేసిన సేవలను గుర్తు చేసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న జడుమూరులో అందుబాటులోకి మంచినీటి సౌకర్యం





**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సంకాడ పంచాయతీ చిన్న జడుమూరు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని గ్రావిటీ ద్వారా వస్తున్న నీటికి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగింది. శుక్రవారం స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, డి డి ఓ సెక్రెటరీ అరుణ్ కుమార్ చేతుల మీదుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన మంచినీటి సౌకర్యానికి సంబంధించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మంచినీటి సౌకర్యం లేక ఇన్నాళ్లు చాలా ఇబ్బందులు పడ్డామని అనేక వ్యాధులకు గురికావాల్సి వచ్చేదని ఇకపై నుండి కొంతవరకు సురక్షిత నీరు అందుతుందని గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ పావని, గ్రామ పెద్దలు దేశగిరి కృష్ణారావు, వలసన్న పడాల్, లింగమూర్తి, కూటమి నాయకులు డీ.చిట్టి బాబు, ఎల్ రాజారావు, దేశగిరి గోవింద్, సంజీవ్, ఊలం బాబురావు, ఎల్.గంగరాజు, యోగ కోచ్ ఊలం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.